

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 27 | అక్టోబర్ | 2025 | పేజీలు : 17




# లక్కు... కిక్కు...

## నేడే వైన్ షాపులకు లక్కీ డ్రా

**ఉదయం 11 గంటల నుంచి డ్రా**

**కలెక్టర్ల చేతుల మీదుగా డ్రా ప్రక్రియ**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్: హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నే డు ఉదయం 11 గంటలకు మద్యం దుకాణాలకు లక్కీ డ్రా కు ఎక్సైజ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ కమిషనర్ సి హరికిరణ్ డ్రా నిర్వహణ కు సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా డ్రా ప్రక్రియ కొనసాగనుంది. ఈనేపథ్యంలో 2025-27 ఎక్సైజ్ టెండర్ల లో అదృష్ట జాతకులె వరో తేలనుంది. వచ్చే రెండేళ్ల కోసం మద్యం దుకాణాలను నిర్వహించే అవకాశం ఎవరికి దక్కనుందో వెల్లడి కానుంది. టెం డర్లు వేసిన వారిలో మద్యం దుకాణాలు దక్కించుకునే అదృష్ట జాతకులెవరో ఎవరికి ఆ దుకాణాలు దక్కుతా యో నన్న చర్చ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతుంది.

# అకాల వర్షంతో రైతులు అతలాకుతలం

**భారీ వర్షంతో నేల వాలిన వరి పంటలు**

**పంట చేతికందే దశలో నష్టపోయిన రైతులు**



గణపురం, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం పూర్తయినప్పటికీ అకాల వర్షాలతో రైతులు అతలాకుతలమవుతున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో వరి పంటలు నేల వాలాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో బోరుబావుల కింద వరి నాట్లు వేసిన పంటలు మరో పది రోజుల్లో కోతలు కోసే సమయంలో భారీ వర్షాలు పడడంతో మిగతా 2లో..

# ప్రారంభం కాని సిసిఐ పత్తి కొనుగోలు

**సీసీఐకి పత్తి అమ్మాలంటే రైతులకు ఆన్లైన్ భయం**

**రుణమాఫీ సక్రమంగా కాక ఖాతాలు హోల్డ్ లో పెట్టడంతో రైతుల ఆందోళన**

**సీసీఐకి పత్తి అమ్మాలంటే జంకుతున్న రైతులు**



2 లో



2 లో

# బుగులోని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలంటూ ఆదేశాలు**

# చిన్నారి పై వీధి కుక్కల దాడి




2 లో

**పాఠశాలలో శిథిలావస్థకు చేరిన**

# వాటర్ ట్యాంక్

**భయాందోళనలో విద్యార్థులు ఉపాధ్యాయులు**



2 లో

## రైతు నేస్తం పురస్కారం అందుకున్న జినుగు మరియన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి, జినుగు మరియన్న కు రైతు నేస్తం -2025 పురస్కారం అందుకన్నారు. ఆదివారం స్వర్ణ భారతి ట్రస్ట్, ముచ్చింతల్, శంషాబాద్, హైదరాబాద్ నందు రైతు నేస్తం అవార్డ్ కార్యక్రమంలో భారత పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,ఉద్యాన, అనుబంధల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ఎడిటర్ రైతు నేస్తం యండపల్లి వెంకటేశ్వరావు (పద్మశ్రీ అవార్డ్ గ్రహీత) ల చేతుల మీదుగా మహబూబాబాద్ జిల్లా అధికారి జినుగు మరియన్న రైతు నేస్తం -2025 పురస్కారాన్నీ అందుకన్నారు.రైతులకు సేవ, నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ పంట మార్పిడి ద్వారా ఉద్యాన పంటల విస్తరణ, రైతులు పలు మేలైన యాజమాన్య పద్దతులు, సాంకేతిక పరిజ్ఞానం, రైతుల విజయ గాథలు మొదలైన విషయాలను తెలియజేస్తూ ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, పూలు, మల్బరీ, మునగ మొదలైన పంటల విస్తరణకు రైతులకు అవగాహన చేస్తూ, 30 (ముప్పై) వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ చేసినందుకు మరియు ఉద్యాన పంటలు కూడా 10 (పది) వేల ఎకరాల విస్తరణ చేసినందుకు వారి సేవలను గుర్తిస్తూ విస్తరణ విభాగంలో రైతు నేస్తం - 2025 పురస్కారాన్నీ అందుకున్నారు.

## అకాల వర్షంతో రైతులు అతలాకుతలం



మొదటి పేజీ తరువాయి..

పంటలు దెబ్బతిన్నాయి. వరి తోపాటు పత్తి మిర్చి పంటలకు కూడా నష్టం వాటిల్లింది. గత రెండు సంవత్సరాలుగా రైతులను అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షాలతో దెబ్బ తినడం వల్ల పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారి పై వీధి కుక్కల దాడి



వరంగల్ టౌన్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్, వరంగల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. శనివారం ఉదయం న్యూ శాయంపేట లో ఓ చిన్నారి పై పదుల సంఖ్యలో వీధి కుక్కలు మూకుమ్మడి గా దాడి చేసిన వీడియో సోషల్ మీడియా లో వైరల్ అవుతుంది . వీధి కుక్కలు ఒక్కసారి గా దాడి చేయడంతో చిన్నారి తీవ్రంగా గాయపడింది. ఇటీవల వీధి కుక్కల దాడుల్లో చిన్న పిల్లలు గాయపడుతున్న ఘటనలు పెరుగుతన్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పాఠశాలలో శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్

**భయాందోళనలలో విద్యార్థులు ఉపాధ్యాయులు**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**తక్షణమే అధికారులు స్పందించాలని కోరుతున్న గ్రామస్తులు**



దేవరుప్పుల అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): గత కోన్నేళ్లుగా గ్రామానికి త్రాగునీరు అందిస్తున్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. అది కూలి ఎలాంటి



ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ను తోలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గత కొన్ని సంవత్సరాల క్రితం తాగు నీటి సరఫరా కోసం నిర్మించిన ట్యాంక్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరి చిన్నపాటి గాలులకు సైతం కదలడంతో స్థానికులు, పాఠశాల విధ్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరుగక ముందే శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంకును తొలగించి వేరే చోట కొత్త వాటర్ ట్యాంకు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## బుగులోని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

**భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు**

**అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలంటూ ఆదేశాలు**

రేగొండ, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): బుగులోని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం సాయంత్రం సమీక్ష చేపట్టి జాతర ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో అధికారులు, కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖలతో సమన్వయంగా అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బుగులోని జాతర తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకుంటారని, భక్తుల సౌకర్యార్థం రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర సమయానికి ముందుగానే అన్ని పనులు పూర్తయ్యేలా ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తానని ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. ప్రజల సహకారంతో బుగులోని జాతరను రాష్ట్ర స్థాయి వేడుకగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఈ దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయినేని సంపత్ రావు, సూరం వీరేందర్, ఓం ప్రకాష్, వెంకటస్వామి, రాజేందర్ పలువురు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



....... ....... ఫోటో

# ప్రారంభం కానీ సిసిఐ పత్తి కొనుగోలు

నడికూడ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు నాన అగచాటులకు గురై ఇబ్బందులతో పత్తి పంటను సాగు చేశారు. చీడపీడలు ఇతర కారణాలు ప్రకృతి వైపరీత్యాల మూలంగా పత్తి దిగుబడి తగ్గిపోయింది . ఎకరాకు పత్తి పంట వేస్తే సాధారణంగా రైతులకు 10 నుండి 15 వరకు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. అయితే ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతులకు ఎకరాకు రెండు నుండి ఐదు గంటల లోపు మాత్రమే దిగుబడి వస్తుంది అని రైతులు తెలుపుతున్నారు. అయితే వచ్చిన కొద్దిపాటి పంటను అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. పత్తి రైతులకు మద్దతు ధర అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ వ్యవసాయ మార్కెట్లలో పత్తి మిల్లులలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీసీఐకి పత్తిని అమ్మాలంటే కపాస్ కిసాన్ సేవా కేంద్రంలో రైతులకు సంబంధించిన పట్టాదారు పాసు బుక్కు ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాలతో ఆన్లైన్ చేసుకోవాలని అధికారులు నిబంధనలు పెట్టారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడం రైతులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను వాణిజ్య సహకార కాకతీయ గ్రామీణ బ్యాంక్ అధికారులు గతంలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాన్ని తిరిగి చెల్లించలేదని నేపంతో వారి వ్యక్తిగత ఖాతాలను హోల్ లో పెట్టినట్లు సమాచారం. ఆ బ్యాంకు ఖాతాలలో కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న కిసాన్ సమ్మేళనానిధి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకం కింద వచ్చే నిధులు రైతులు విడిపించుకోవాలని బ్యాంకులకు వెళితే మీరు తీసుకున్న వ్యవసాయ రుణం చెల్లించలేదని ఆరుణం చెల్లించేంతవరకు ఖాతాల నుండి డబ్బులు వినిపించుకోవడం కుదరదని బ్యాంకులు స్పష్టం చేయడంతో రైతులు డబ్బులు విడిపించుకునేందుకు బ్యాంకులో సైతం వెళ్లలేదని రైతులు తెలుపుతున్నారు. ఈ క్రమంలో సీసీఐకి పత్తి అమ్మకాలు సాగించాలంటే ఆ డబ్బులను సైతం విడిపించుకునేందుకు బ్యాంక్ అధికారులు కొరివి పెడతారని ఆందోళన రైతుల్లో కల్పిస్తుంది. ఒకవైపు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ఆన్లైన్ ఇబ్బందులతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధర కైనా పత్తిని వస్తుందని ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తిచేసిన రాజకీయ నేతల అధికారుల పత్తి కొనుగోలు ప్రారంభం కాలేదు. 7800కు సీసీఐ ప్రభుత్వం పత్తి కొనుగోలు చేస్తుందనిసీసీఐ అధికారులు నాయకులు ఒకవైపు ప్రకటనలు చేస్తుండగా గ్రామీణ స్థాయికి వచ్చేవరకు అవి అమలుకు నోచుకోవడం లేదు. దాంతో పత్తి మిల్లులు వ్యాపారస్తులు సిండికేట్ గా మారి 5000 నుండి 6000 వరకు మాత్రమే ప్రతి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తేమ అధికంగా ఉందని నాణ్యత తక్కువగా ఉందని కారణాలను చూపించి వ్యాపారస్తులు రైతులకు తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారని రైతులు రైతు సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఒకవైపు వర్షాల మూలంగా పత్తి పంట నష్టపోయి ఉన్న రైతులు పండిన కొద్దిపాటి పంటలు సైతం అమ్ముకునేందుకు మద్దతు ధర లభించడం లేదు. గత సంవత్సరం వరంగల్ జిల్లాలో భారీ స్థాయిలో సీసీఐ పత్తి కొనుగోలు లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వినవస్తున్నాయి. రైతులు ఆర్థిక అవసరాల నిమిత్తం పత్తి పంటలను తక్కువ ధరకు అమ్మకొంచుండగా ఆ వచ్చిన డబ్బులు కూలీలకు సైతం సరిపోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొందరు సిసిఐ అధికారులను వ్యాపారస్తులు మంచిగా చేసుకుని రైతుల నుండి కొనుగోలు చేసిన పత్తిని సీసీఐకి అమ్మినట్టుగా ఆరోపణలు వినవచ్చాయి. అందుకుగాను ప్రభుత్వం కొందరు అధికారులపై చర్యలు తీసుకున్నట్టు సమాచారం. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి వెంటనే మార్కెట్లో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల నుండి ఎలాంటి కొరివిలు పెట్టకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతులను అందించాలని రైతులు రైతు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం




### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి అక్టోబర్ 26మేజర్ న్యూస్ సూర్య : ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మేడారం సమ్మక్క- సారలమ్మ 2026 జాతర సందర్భంగా గత ప్రభుత్వ పాలకులు చేయలేని అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో కాల్వపల్లి నుండి ఊరట్టం వరకు బీటీ రోడ్డు 5 కోట్ల రూపాయలతో మంజూరు చేశారు.ఇందిరా నగర్ నుండి స్మశాన వాటిక వరకు 1.50 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేశారు.రంగాపురం నుండి కొత్తపల్లి గ్రామం వరకు 1కోటి రూపాయలతో బీటీ రోడ్డు నూతనంగా మండలంలోని వివిధ గ్రామాలలో 66 సీసీ రోడ్లు మంజూరు గత ప్రభుత్వంలో తాడ్వాయి మండలాన్ని దత్తత తీసుకొని కల్లి బొల్లి మాటలు చెప్పి ఓట్ల కోసం వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలో ఏం అభివృద్ధి చేశారో మండల ప్రజానీకానికి చెప్పాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్చుకోలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు.

పల్లెలలో రహదారుల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ రోడ్లు మంజూరు చేయడం వల్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రీ సీతక్క కు కృతజ్ఞతలు , ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య ,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు,మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి,రంగరబోయిన జగదీష్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,మండల నాయకులు తోట శ్రీ రాములు,మొక్క దుర్గయ్య,తుమ్మల మల్లేష్ , రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్స్ ను విద్యాశాఖలో విలీనం చేయాలి

### 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి

### ఐక్య వేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు

హన్మకొండ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మోడల్ స్కూల్స్ ను విద్యాశాఖలో విలీనం చేసినట్లు తెలంగాణలో విలీనం చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ సంఘాల ఐక్య వేదిక స్టీరింగ్ కమిటీ మెంబెర్స్ బిరిగెల కొండయ్య,అరవింద్ ఘోష్ డిమాండ్ చేశారు.ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా సన్నాహక సమావేశం హన్మకొండ లోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్. విట్టల్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఐక్య వేదిక స్టీరింగ్ కమిటీ మెంబెర్స్ బిరిగెల కొండ య్య, అరవింద్ ఘోష్,చింత శివప్రసాద్, సిలివేరి మహేష్, బత్తిని సత్యనారాయణ గౌడ్, ఆరిఫ్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ లో మోడల్ స్కూల్స్ ను ఏపీ తరహాలో విద్యాశాఖ లో విలీనం చేయాలని,010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ,మరణించిన ఉపాధ్యాయుల కు టుంబాలకు కారుణ్య నియామ కాలు చేపట్టాలని,నోషనల్ సర్వీ స్ ఇవ్వాలని హిందీ పీజీటీ పోస్ట్ ను మంజూరు చేయాలని, తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని,స్పాట్ వాల్యుయేషన్ లో సీ.ఎస్.,డి.ఓ.,సీ.ఈ., ఎస్.ఈ. లుగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని, ప్రిన్సిపాల్స్ కు ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఐక్యవేదిక ను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో జీ.రాజశ్రీ,శశి కుమారి,సంధ్య, హైమావతి, రుద్రమదేవి,నీలాద్రి,డి.బాలకిషన్,కిరణ్, శ్రీధర్ గౌడ్,శ్రీకాంత్, విశ్వనాథ్, సరోజ, సుధాకర్ రెడ్డి, వెంకన్న,వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,రాజిరెడ్డి,నారా శ్రీనివాస్,మోహన్ రావు,మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జాకారం వాకర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీషర్ట్ లు పంపిణీ



ములుగు రూరల్, అక్టోబర్ 26 ( మేజర్ న్యూస్ సూర్య) : జాకారం వాకర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం టీషర్ట్ లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ములుగు ఎస్ఐ చెంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై, సభ్యులకు టీ షర్టు అందజేశారు. గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని వాకర్స్ యూత్ సభ్యుడు అంకేశ్వర దయాకర్ సమన్వయపరిచారు. దయాకర్ తల్లిదండ్రులు అంకేశ్వర మల్ల య్య- ఆగలక్ష్మి (మాజీ పిఏసిఎస్ డైరెక్టర్లు) జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం వ్యాయా మం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని, ఈ కార్యక్రమం మరెందరికో ప్రేరణగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ పెద్దలు, వాకర్స్ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి



ములుగురూరల్ , అక్టోబర్ 26 ( మేజర్ న్యూస్ సూర్య) : విద్యుత్ ఘ్దాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన ములుగు మండలం పత్తిపల్లి శివారులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు సముద్రాల బక్కయ్య తన పాడి గేదెను మేత కోసం వదిలిపెట్టగా గ్రామ శివారులో పంట పొలాల్లో విద్యుత్ వైర్లు గాలికి తెగిపడటంతో మేత కోసం వచ్చిన గేదె కు తగిలి షాక్ తో మృతి చెందింది. గేదె ఇంటికి రాకపోవడంతో వెతుకగా చనిపోయి కనిపించిందని రైతు ఆవేదన చెందాడు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా పరిశీలించారని, సుమారు 60వేల విలువ గల గేదె మృతితో తనకు జీవనోపాధి కోల్పోయామని తెలిపాడు. విద్యుత్ తీగలు కారణంగా తన గేదె మరణించిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

### మాజీ శాసన సభ్యుడు చల్లా



దామెర:సూర్య(మేజర్ న్యూస్) దామెర మండలం దుర్గంపేట,ఊరుగొండ గ్రామాల్లోని భాదితుడు ప్రమాదవశాత్తు గాయపడిన గునిగంటి రాజమౌళి,ఇటీవలే మరణించిన వీసం రామచంద్రారెడ్డి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భం గా ప్రమాదానికి గల కారణాలను,ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కుటుంబాలకు అండగా ఉంటామనిహామీ ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, మండల వైస్ ఎంపిపి జాకిర్ అలీ,మాజీ ఎంపిటిసి గండు సుదర్శన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సునీల్, విజయ్, మహేష్ కిరణ్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంతో

# గ్రామాల రోడ్లకు మహర్దశ

**120 కోట్ల 40 లక్షలు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి ఫ్లెక్సీ కి పాలాభిషేకం**

**పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య**

జఫర్ గడ్, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంతో గ్రామాల రోడ్లకు అభివృద్ధికి మహర్దశ పట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు లు అన్నారు. మండలంలోని రోడ్ల అభివృద్ధికి 120 కోట్ల 40 లక్షలు రూపాయలు మంజూరు చేయడంతో ఆదివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ మండలానికి ఇవ్వనాన్ని రోడ్ల నిర్మాణానికి నిధులు మన మండలానికి ఇచ్చినందుకు కడియం శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్టేషన్ఘన్పూర్ నుండి వర్ధన్నపేట వైపు వెళ్లే రోడ్డుకు 18 కిలోమీటర్ల 40 కోట్ల 77 లక్షలు వరకు. జఫర్గడ్ మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు.జాఫర్గడ్ నుండి సూరారం, హిమాయత్ నగర్ వరకు 5 కిలోమీటర్లు 13 కోట్ల 60 లక్షలు. ఉప్పుగల్లు నుండి తిమ్మంపేట, తమ్మడపల్లి ఐ వరకు 6 కిలోమీటర్లు 7 కోట్ల3 లక్షలు. స్టేషన్ఘన్పూర్ మండలం విశ్వనాధపురం నుండి తంబడపల్లి జి వరకు 14 కిలోమీటర్లు 22 కోట్లు. సాగరం క్రాస్ నుండి తిరుగు, గుంటూరు పల్లి వరకు 3 కోట్ల 25 లక్షలు. వడ్డే గూడెం నుండి రాజాపురం సాగరం వరకు 3 కోట్ల 75 లక్షలు. కోణాచలం నుండి తీడుగు వరకు 2 కోట్ల 45 లక్షలు, కోనూరు నుండి గరిమెళ్ళ పెళ్లి వరకు 7కోట్ల 30 లక్షలు. తీగారం నుండి సముద్రాల వరకు 6 కోట్ల 70 లక్షలు. ఓబులాపురం క్రాస్ నుండి చిన్న తండ వరకు బీటీ రోడ్ 1 కోటి 14 లక్షలు. కస్నా తండా నుండి తమ్మడపల్లి ఐ వరకు 2 కోట్ల 14 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు.



జఫర్గడ్ మండలం మీద ప్రేమతో ఇన్ని కోట్ల నిధులు మంజూరు చేసిన కడియం శ్రీహరికి మండల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అన్నబోయిన బిక్షపతి, గుజ్జారి రాజు, జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్, కుల్లా మోహన్ రావు, ఇల్లందుల శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి, మండల యాదగిరి, ఎడ్ల వెంకటస్వామి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, గాదపాక సుధాకర్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్యా సురేష్, ఇల్లందుల బాబు, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, మైనార్టీ నాయకులు ఎండి ముజీప్, గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్, కుక్కల సారంగం, కుల్ల రాజు గోనె జయపాల్ రెడ్డి, ఎర్ర సతీష్, పెండ్లి యాదగిరి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# జిపిఓ జిల్లా నూతన కమిటీ ఎన్నిక




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య): జి పి ఓ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని గ్రామ పాలన అధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. జిపిఓ జిల్లా అధ్యక్షులుగా కత్తుల రాజశేఖర్ (డోర్నకల్), గౌరవ మహిళ అధ్యక్షురాలు సోమిరెడ్డి విజయ( కురవి ), ఉపాధ్యక్షులుగా తూళ్ళ హుస్సేన్ (మహబూబాబాద్ ) బిక్షపతి, ప్రధాన కార్యదర్శిలు అశోక్ కుమార్ (మహబూబాబాద్), నాగేల్లి శేఖర్ (ఇనుగుర్తి), సహాయ కార్యదర్శులు ఇస్లావత్ సుమన్ (మహ-బాద్), నాగుల్ మీరా (గార్ల ), జానీ పాషా( తొర్రూర్ ), గౌరవ సలహాదారులు నరసింహారావు,వీరభద్రం, కోశాధికారి గంగారబోయిన కృష్ణ (మహా -బాద్ ), మధు (డోర్నకల్ ),నల్లబెల్లి కవిత( గార్ల ), కూడా మంగీలాల్ (చిన్నగూడూర్ ), దాసరి మహేశ్వర్ (బయ్యారం ) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వికలాంగుల కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలి



జఫర్ గడ్, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య:వికలాంగుల కాలనీకి కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గుడిసెల కాలనీలో సిపిఎం గుడిసెల శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మాట్లాడుతూ వికలాంగుల కాలనీలో ప్రధాన సమస్యలు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం అందించాలి .అంతర్గత రోడ్లు నిర్మాణం చేయాలి అని అన్నారు. అనేక సంవత్సరాలుగా వికలాంగులు గుడిసెలు వేసుకోవడం స్థిరనివాసం ఉండడం జరుగుతుంది. పాలకులు వికలాంగుల కాలనీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వికలాంగుల కాలానికి కనీస సౌకర్యాలు, నీటి సౌకర్యం అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, శాఖ కార్యదర్శి తాటికల రేణుక, గబ్బెడ కొమర య్య, కమిటీ సభ్యులు ముత్యాల కోమల, ఆకోజి రజిత, దుద్దుల స్వామి, దుద్దుల లక్ష్మి నారాయణ, బొడ్డు అనిత ,కత్తుల రహిత, తదితరులు పాల్గొన్నారు.

# భూమి సునీల్‌కు ‘భూమిరత్న’ పురస్కారం

## రైతుల భూమి హక్కుల కోసం చేసిన విశిష్ట సేవలకు దక్కిన గౌరవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య): ప్రఖ్యాత భూమి హక్కుల సంస్కర్త, న్యాయ నిపుణులు, రైతున్యాయవాది ఎం.సునీల్ కుమార్(భూమి సునీల్)కు భూమి రత్న పురస్కారం లభించింది. రైతుల భూమి హక్కులు, గ్రామీణ ప్రాంతాల్లో న్యాయ సాధికారతకు గానూ ఆయన అందించే విస్తృత సేవలకు ఈ గౌరవం లభించింది. హైదరాబాద్లో రైతునేస్తం,శ్రీ ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం 26 అక్టోబర్ 2025, హైదరాబాద్ లో నిర్వహించారు. కార్యక్రమంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో భూమి సునీల్ ను సత్కరించారు.నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడైన సునీల్ కుమార్ గత ఇరవై ఏళ్లుగా భూసంస్కరణలు, గ్రామీణ చట్టపరమైన సాధికారత, వ్యవసాయ చట్టాలు, విధానాల రూపకల్పనలో విశేషసేవలందిస్తూ వస్తున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో రాష్ట్ర లీగల్ కో-ఆర్డినేటర్గా పని చేసిన సమయంలో ఆయన నేతృత్వంలో అమలు చేసిన కమ్యూనిటీ పారా లీగల్ ప్రోగ్రాం ద్వారా 10 లక్షలకు పైగా గ్రామీణ కుటుంబాలు తమ భూములపై హక్కులు పొందగలిగాయి.రూరల్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్ (ఆర్డీ ఐ) డైరెక్టర్గా పనిచేసినప్పుడు, రైతులకు న్యాయ అవగాహన పెంపొందించడం, భూమి పరిపాలనా వ్యవస్థల బలోపేతం, భూసంస్కరణ విధానాల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. నీతి ఆయోగ్ ల్యాండ్ లీజింగ్ నిపుణుల కమిటీ, భారత ప్రభుత్వ ల్యాండ్ టాస్క్ ఫోర్స్, పలు రాష్ట్ర స్థాయి భూసంస్కరణ కమిటీలలో సభ్యుడిగా కూడా సునీల్కుమార్ సేవలందించారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ లో సభ్యుడిగా ఉన్నప్పుడు భూ పరిపాలన మెరుగుదలకు ఆయన చేసిన సూచనలు, అలాగే భూభారతి చట్టం రూపకల్పనలో ఆయన చేసిన పాత్ర విశేషంగా నిలిచాయి.ప్రస్తుతం ఆయన తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా, అలాగే 2018లో తాను



స్థాపించిన లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్) అధ్యక్షుడుగా పని చేస్తున్నారు. లీఫ్స్ ద్వారా నిర్వహిస్తున్న న్యాయగంట, భూ న్యాయ శిబిరాలు, సాగు న్యాయ యాత్ర వంటి కార్యక్రమాలు రైతులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తున్నాయి. ఈ సంస్థ తెలంగాణ గ్రామాల లో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ల కీలక భూమిక పోషించింది. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం లో అనుబంధ ఆచార్యులు, సలహాదారుడిగా కూడా సునీల్కుమార్ సేవలందిస్తున్నారు. ఇదే కాకుండా మాచార్డి, ఆఫార్డి, తపర్డ్, న్యాయ, పోలీసు అకాడమీలలో రిసోర్స్ పర్సన్గా కూడా వ్యవహరిస్తున్నారు. రైతుల భూమి హక్కులపై అవగాహన పెంచడానికి ఆయన భూమికోసం మీ భూమి..,మీ..హక్కు ’ వంటి టెలివిజన్, డిజిటల్ కార్యక్రమాలుభూమికోసం, సాగున్యాయం వంటి యూట్యూబ్ ఛానళ్ల ద్వారా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు.

# బారీ వర్షాలకు అన్నదాత ఆగం



### నేలకొరిగిన వరి పంట..నల్లబారుతున్న పత్తి

### ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

మల్హర్,అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన వరి, పత్తి పంటలు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పంట నేలమట్టమవగా, పత్తి నల్లబారుతుంది. పంట కోసం రైతులు అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడులు చేతికి వస్తాయని కలలు కన్న అన్నదత కలలు ప్రకృతి ప్రకోపానికి ఆవిరే అయ్యాయి. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన అర్ని రాజబాబు అనే రైతు తనకు ఉన్న ఐదు ఎకరాల్లో వరి సాగు చేసాడు. గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు వరి పంట మొత్తం నేలకు ఒరిగింది. దీంతో పెట్టిన మొత్తం పెట్టుబడి నష్టపోయినట్లు రైతు కన్నీటి పర్యంతం అయ్యాడు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక తో తన గోడు పంచుకున్నారు. ప్రభుత్వం వరి, పత్తి పంట సాగు చేసిన రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకొన్నారు. అలాగే మల్లారం, గాదాంపల్లి, చిన్నతుండ్ల, పెద్దతూండ్ల, కొయ్యూరు, వాళ్లెంకుంట తదితర గ్రామాలలో భారీ వర్షాలు కురువడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి లబోదిబో అంటున్నారు. కురుస్తున్న వర్షాలకు వరి, పత్తి పంట చేతికందకుండా వర్షార్పణం అయ్యాయని చేతికి అందుతుందన్న దశలో పంట నష్టం వాటిల్లడంతో రైతుల వేదన వర్ణనాతీతంగా మారిందనే చెప్పవచ్చు. ఎన్నో తెగుళ్లు సోకుతున్న మిర్చి,పత్తి పంటలతో అరుగాలం కస్టపడి పండించిన పంటలు కళ్ళముందే వర్షార్పణంగా మారింది. మొన్నటిదాకా యూరియా కష్టాలు,అనేక చీడపిడలు, తెగుళ్లు,దోమ కాటు అనేక రోగాలకు వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని పంటలకు వివిధ పురుగు మందులు స్ప్రే చేసి పంటలను కాపాడుకొన్న రైతుకు చేతికి వస్తుందని ఆశ పడితే ప్రకృతి పగబట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకుని నష్ట పరిహారం ఇవ్వాలని మండల రైతులు వేడుకుంటున్నారు.



## వాకింగ్ తో ఆసుపత్రులకు దూరం

### కూరాకుల భారతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతిరోజూ వాకింగ్ చేయడం వల్ల అనారోగ్యాల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని, ఆసుపత్రులకు వెళ్లే అవసరం రాదని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ కూరాకుల భారతి అన్నారు. ఆదివారం స్థానిక వర్తక సంఘ భవనంలో డిప్యూటీ గవర్నర్ ఇమ్మడి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన 4వ క్యాబినెట్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు, మారక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం డా. బి. వీరన్న (వైద్యులు ), వీరారెడ్డి (వాలిబాల్ కోచ్ ), చింతకుంట్ల కుమారస్వామి (కవి ), మద్దెర్ల రమేష్ (రచయిత ), వెలిశాల కుమారస్వామి (బాస్కెట్ బాల్ కోచ్ ), బాస నాగమణి (క్రీడలు ), డా. జ్యోష్నారెడ్డి (గైనకాలజస్ట్ ), మావూరు మల్లేష్ (గాయకులు ), రాంబాబు (తైక్వాందో ), వీరునాయక్ (కరాటే ), జి. అనితరెడ్డి (ఉపాధ్యాయురాలు ),లను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్టేడ్ గవర్నర్ డా. పుల్లూరు శ్రీనివాస్ గౌడ్,, పెండ్లి ఉపేందర్, వివిధ వాకర్స్ అసోసియేషన్ ల భాధ్యులు పాలభిందెల మల్లయ్య, కోలా సత్యనారాయణ, మాలే కాశీనాధ్, డా. డోలి సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాస్, ముయబోయిన వెంకన్న, నామిరెడ్డి వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, పరకాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలను శుభ్రపరచుకోవాలి

### కమిషనర్ టి. రాజేశ్వర్ పిలుపు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టో బర్ 26,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాల్లో చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి, శుభ్రపరచుకోవాలని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ అన్నారు. ఆదివారంమహబూబాబాద్ మున్సి పల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఖాళీ స్థలాల యజమానుల సమావేశంలో ఆయన మాట్లాడుతూమహబూబాబాద్ పట్టణంలో ఇండ్ల మధ్యలో ఖాళీ స్థలము లలో విపరీతమైన చెట్లు పెరిగి, చెత్తాచెదారం వలన చుట్టుపక్కన నివాసం ఉంటున్న ప్రజలకు తీవ్ర సౌకర్యం కలుగుట వలన అంటూ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. గతంలో ఖాళీ స్థలాల యజమానులకు తమ కార్యాలయం నుండి నోటీసులు జారీ చేయగా, కొంతమంది తమ స్థలాలను శుభ్రం చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా శుభ్రం చేయని వారు తమ స్థలాలను వెంటనే శుభ్రం చేసుకవాలని, లేని తీరుకు మున్సిపాలిటీ వారు స్థలాలను శుభ్రపరిచి, మున్సిపాలిటీ స్థలంగా బోర్డులు పెడతామని ఆయన అన్నారు. వెంటనే పట్టణంలోని ఖాళీ స్థల యజమానులు తమ స్థలంలోని చెట్లను తొలగించి, శుభ్రపరుచు కోవాలని కమిషనర్ కోరారు. ఇంకా ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు కరుణాకర్, రాజేశ్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# మహా రుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**కార్తిక మాస మహా రుద్ర యాగ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి**

పరకాల, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: మహా రుద్ర యాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని పశువుల మైదానం నందు నవంబర్ 3 (సోమవారం) నాడు నిర్వహించ నున్న కార్తిక మాస మహా రుద్ర యాగ ఏర్పాట్లను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే పరకాల పట్టణానికి చెందిన శ్రీ భవాని కుంకుమేశ్వరాలయానికి చెందిన భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఆక్రమణ యత్నాలకు తాజాగా ముగింపు పలికింది అని అన్నారు.భూమి సర్వే నంబర్ 991 లోని 4.11 ఎకరాల భూమి దేవస్థానానికి చెందినదని ప్రభుత్వం అధికారం గా ప్రకటించినట్లు తెలిపారు






# నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలి

**క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్లో వర్ధన్నపేట, దుగ్గొండి మండలాలకు సంబంధించిన భూభారతి, పీఓబి రికార్డులను పరిశీలించారు. సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించి, పెండింగ్లో ఉన్న అంశాలను





నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన చేసి నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓబి లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని, వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూసంబంధిత రికార్డుల ప్రామాణికత, డేటా అప్డేట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పారదర్శకత, వేగం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులను సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ ఫైళ్లను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ రాజేశ్వర్, విజయ్ సాగర్, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండ

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 26 సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు ఆదివారం మధ్యాహ్నం 11 గంటలకి బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండాను నరసింహమూర్తి చేతుల మీదుగా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంప రాం బాబు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వాడవాడనా గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను రైతులను నట్టేట






మోసం చేసిన పరిస్థితి తెలిసినదే రైతన్నలకు యూరియా బస్తాలు అందించలేని అసమర్థత ప్రభుత్వం రైతులకు 15000 రైతుబంధు ఇస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక కెసిఆర్ ఇచ్చిన 10000 రూపాయలను ఇస్తున్నటువంటి పరిస్థితులు చూస్తూనే ఉన్నాం మహిళలకు నెలకి 2500 ఇస్తానని అన్నాడు అవి ఇవ్వలేదు కళ్యాణలక్ష్మి తులం బంగారం అన్నాడు బంగారం ఇవ్వలేదు మహిళలకు స్కూటీలు ఇస్తా అన్నాడు అవి ఇవ్వలేదు ఇలా చెప్పుకుంటూ పోతే ఆరు గ్యారెంటీలు అన్నాడు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న ఉదాహరణకి గ్రామపంచాయతీలో సర్పంచులు లేక పాలన కుంటపడిందని వీధి లైట్లు లేవు పారిశుధ్యం లేదు ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా మనం చూస్తూనే ఉన్నాం సంవత్సరాలు గడుస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు పెట్టే దమ్ము లేని కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి ఆ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే సమయం వస్తుంది కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త ఎంతో బాధ్యతగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముడుంబా శ్రీనివాస్,అధికార ప్రతినిధి డర్ర దామోదర్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, యువ నాయకులు గడ్డం వివేక్, మాచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్, యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని, మాజీ వార్డు సభ్యులు కిరణ్, రాజేష్, కన్నా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతూండ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మద్దుల లక్ష్మణ్

### మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి



మల్హర్, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు, రాష్ట్ర యూత్ అధ్యక్షులు జక్కిడి శివశంకర్, డివిజన్ యూత్ అధ్యక్షులు చీమల సందీప్ ఆదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో పెద్దతూండ్ల నూతన యూత్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గడ్డం క్రాంతి తెలిపారు. పెద్దతూండ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మద్దుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అద్దూరి శివ, ప్రదాన కార్యదర్శిగా జక్కుల రవితేజ, మంత్రి అక్షయ్, కార్యదర్శిగా బొబ్బిలి వినయ్, బియ్యని విష్ఆ, కోశాధికారిగా జంగ రాజశేఖర్, అధికార ప్రతినిధిగా ఓరుగంటి నాగరాజు, ప్రచార కమిటీ కన్వీనర్ గా విద్యాసాగర్ రెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ సర్పంచ్ రాజు నాయక్, నాయకులు బండారి నర్సింగరావు, జక్కుల వెంకటస్వామి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, బండ విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ళ రవీందర్ రెడ్డి, అజ్మీరా రాజు నాయక్, అడువాల శ్రీనివాస్, జక్కుల రమేష్, బియ్యని రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.





## నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### పసర సిఐ దయాకర్

తాడ్వాయి అక్టోబర్ 26మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతరను పురస్కరించుకొని జాతర పరిసరాలలో నేరాల నియంత్రణకు ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకుంటున్నామని పసర సీఐ దయాకర్ తెలిపారు. ఆదివారం.తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ పరిసరాలలో కొత్తగా రెండు రోజుల క్రితం ఏర్పాటయిన గుడిసేలలో పోలీసులు కార్డెన్ చర్చ్ నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు సిఐ దయాకర్ ఆధ్వర్యంలోసిసిఎస్ సిఐ బండారి కుమార్, తాడ్వాయి,పసర ఎస్ఐ లు, కమలాకర్,శ్రీకాంత్ రెడ్డి, ప్రొహిబిషనరీ ఎస్ఐలు మధుకర్, సతీష్ ఆంజనేయులు,ఎర్రయ్య సిసిఎస్ పోలీసులు పస్రా మేడారం తాడ్వాయి సివిల్ పోలీసు సిబ్బంది తో అనుమానితులను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా చెక్ చేశారు.మూడు నెలల ముందే మేడారం పరిసర ప్రాంతాలలో గుడిసెలు వేసుకొని ఉండడం జాతకాలు చెప్తామని అమాయక ప్రజలను డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నారని సమాచారం మేరకు అందరిని తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.వీరందరూ కూడా వేములవాడ సిరిసిల్ల ప్రాంతాలకు చెందిన వారని మేడారం పరిసర ప్రాంతాలలో నేరాల నివారణ కోసం ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్, సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమే

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా దిక్సూచి

### హెల్త్ కార్డు విద్యార్థి ఆరోగ్యానికి భరోసా

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 26 ,మేజర్ న్యూస్: విద్యార్థులు బాగా చదవాలని పాఠశాల కి మంచి పేరు తేవాలన్న ఆలోచన లో ఉపాధ్యా యులుమరో పక్క..తమ పిల్లలు బాగా కష్టపడి కెరియర్ లో మంచిగా సెటిల్ అవ్వాలని ఇటు తల్లిదండ్రుల ఆశలు ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఉన్నతమై న చదువుతోపాటు మెరుగైన ఆరోగ్యం... దానిని నిరంతరం పరిరక్షించడం కుడా అవసరమే అని ₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ధ్యేయం. ఎందు కంటే ఒక విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడే తన చదువు మీద దృష్టి పెట్టగలుగుతాడని కలెక్టర్ ఆలోచన.ప్రభుత్వ విద్య సంస్థ లను నమ్మి తల్లిదండ్రులు తమ పిల్లలను జాయిన్ చేపించినందుకు వారిని బాగా చూసుకోవలని కలెక్టర్ కృత నిశ్చయం. ఈ ఆశయం నుండి పుట్టుకొచ్చిందే హెల్త్ కార్డు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం రూపొందించిన ₹దిక్సూచి కార్యక్రమంలో భాగంగా మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో విద్యార్థుల కెరీర్ కి అవసరమయ్యేలా విద్యా , జ్ఞాన నైపుణ్యాలు, వ్యక్తిగత





అభివృద్ధి నైపుణ్యాలు,పౌర , నైతిక నైపుణ్యాలు,సామాజిక నైపుణ్యాలు, కెరీర్, వృత్తి నైపుణ్యాలు,శారీరక ఆరోగ్య నైపుణ్యాలు,సృజనాత్మకత, ఆవిష్కరణలు ,సాంకేతిక, ఆధునిక నైపుణ్యాలు విద్యార్థులకు అవసరమయ్యే వివిధ ప్రాధా న్యాత అంశాల్లో ప్రతీ రోజు ఒక్కో టాపిక్ పైన అర్ద గంట సేపు ఈ దిక్సూచి పిరియడ్ లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నారు.శారీరక ఆరోగ్య నైపుణ్యాలు అనే అంశం లో భాగంగాజిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు హెల్త్ కార్డును అందించారు ₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్. ఇందులో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ హైట్, వెయిట్,పల్స్ రేట్, బ్లడ్ ప్రెషర్, హార్ట్ డిసీజ్, స్కిన్, ఈఎన్టి , న్యూరో లాజికల్, కన్వల్షన్స్, పల్మనరీ డిసీజ్, ముఖ్యంగా 4డిఎస్ డిఫెక్ట్స్, డిఫైసెనీసీ, డిసీజ్, డెవెలప్మెంటల్ డిలేస్ గురించి తెలుసుకొని హెల్త్ కార్డు లో నమోదు చేస్తున్నారు. ఐ ఎక్సమినేషన్ లో విజన్, కలర్ బ్లైండ్నెస్, ఇతర ఐ రిలేషన్స్ ప్రాబ్లమ్స్, ఇన్ఫెక్షన్ ఉన్నాయా అని పరీక్షలు నిర్వహిస్తున్నారు బాలికలకు సంబందించి మెన్స్ట్రువల్ హిస్టరీ, ఇతర క్రోనిక్ ప్రాబ్లెమ్స్, ట్రీట్మెంట్ స్టేటస్,ఇతర ఆరోగ్య సమస్య లను తెలుసుకుంటున్నారుహెల్త్ కార్డు ఇచ్చి పరీక్షలు చేసి, అందులో నమోదు చేయడమే కాదు నెల నెల చెక్ అప్ లు, వేరే హాస్పిటల్ కి రిఫర్ చేయడం, ట్రీట్మెంట్ ఇచ్చేందుకు జిల్లా వైద్య శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మొత్తం 39 రెసిడెనిషియల్ పాఠశాల లలో 14993 మంది విద్యార్థులకు ఈ దిక్సూచిలో భాగంగా హెల్త్ కార్డును అందించగా స్పెషల్ డ్రైవ్ ద్వారా ఇప్పటివరకు -4898 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పూర్తయింది.ఈ స్పెషల్ డ్రైవ్ ను జిల్లా



కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ మెడికల్ అధికారులను విద్యార్థుల ఆరోగ్యం ఎలా ఉంది అని తదితర వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు

**భార్గవ్ సాయి 9 వ తరగతి అ సెక్షన్**

పెంబర్తి, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి చాలా కొత్తగా అనిపించింది హెల్త్ కార్డులు ఇచ్చినప్పుడు అన్ని పరీక్షలు చేయడం వల్ల మా ఆరోగ్యం ఎలా ఉందొ తెలుసుకునే మంచి అవకాశం వచ్చిందిమా తల్లిదండ్రులకు చెప్పాం.. దీని గురించి చాలా సంతోష పడ్డారు.

**చంద్రమోహన్ ప్రధానోపాధ్యాయులు**

పాఠశాల అంటే విద్యార్థుల చదువు, పరీక్షలు ఇంతవరకె పరిమితం గా ఉండేది.. కానీ కలెక్టర్ గారి ఆలోచన తో.. విద్యార్థుల ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని మాకు కూడా అర్థమైంది హెల్త్ కార్డు విద్యార్థుల ఆరోగ్యానికి ఒక భరోసాల మారనుంది విద్యార్థుల కోసం ఒక కలెక్టర్ గారు ఆలోచించడం. ఇన్నేళ్ల మా కేరిర్ లో ఇదే మొదటిసారి ఇలా చూడడం.



# నేటి ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమవారం(నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, కలెక్టరేట్ కు రావద్దని కలెక్టర్ కోరారు.

# నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడండి

## నగర మేయర్ గుండు సుధారాణి

### కేయుసి, దేశాయి పేట ఫిల్టర్ బెడ్ల ఆకస్మిక తనిఖీ

వరంగల్ టౌన్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.ఆదివారం కాకతీయ ఫిల్టర్ బెడ్, దేశాయిపేట లోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ లను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు, నీటి నాణ్యత ను గురించి అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవం తం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా నీటి





నాణ్యతను పరిశీలించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ ల నుండి వచ్చే రా వాటర్ లో సమస్య ఏర్పడిందని వర్షాకాలం ముగింపు సమయం లో ఇలాంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటుందని, గత సంవత్సరం కూడా ఈ సమస్య ఉత్పన్నం అయిందని తెలిపారు. శనివారం తో పోల్చితే ప్రస్తుతం నీటి సరఫరా బాగానే జరుగుతుందని, పూర్తిగా సమస్యను పరిష్కారించి నేటి (సోమవారం) నుండి శుద్ధమైన నీరు సరఫరా జరుగుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, ఈఈ రవి కుమార్, డి ఈ సతీష్ ,ఏ ఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాదును విజయవంతం చేయండి





## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ

## ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ బాబు మాదిగ

టేకుమట్ల అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ ఒకటవ తేదీన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు పిలుపునిచ్చారు. ఈ సుందరంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట్ల ఈ సుందరంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ విలేకరుల సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల సీజే గవావి పై జరిగిన దాడిని భారత రాజ్యాంగం పై జరిగిన జాడిగా భావిస్తున్నామని, అగ్రవర్ణ మతోన్మాద శక్తులు, కుట్రపూరి తంగా చేసిన దాడిగా ప్రస్ఫుటంగా అర్థమవుతుందని, సనాతన ధర్మం పేరిట ఒక ఉగ్రవాది అవమానకరమైన రీతిలో సీజే గవాయిపై పాదరక్ష విసరడం సభ్య సమాజం తలదించుకునే అంశం అని, సనాతన ధర్మాన్ని మోస్తున్నాము అని చెప్పుకునే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టేందుకు యావత్ భారత సమాజం సిద్ధం కావాలని ఆయన అన్నారు. అందులో భాగంగానే నవంబర్ ఒకటవ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పిలుపునిచ్చారని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి వారుటేకుమట్ల మండలంలోని విద్యావేత్తలు,మేధావులు, ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మేధావులు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు మహిళా సమాఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సీజే గవాయి మాస్కులు ధరించి, ప్లకార్డులు చేత భూనీ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లు దోర్నాల రాజేందర్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ,, ఎమ్మెస్ పి మండల ఉపాధ్యక్షులు అంబాల సారయ్య, ఇల్లందుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఉద్యాన శాఖ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

## ఉద్యాన శాఖ అధికారి రాజేష్

వర్ధన్నపేట అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట డివిజన్ పరిధిలో గల వర్ధన్నపేట, పర్వతగిరి , రాయపర్తి మండలాల్లో గల ఉద్యాన రైతులకు ఉద్యాన శాఖ నుండి రాయితీ ద్వారా ఈ క్రింది పథకాలు అందజేయడం జరుగుతుందని ఉద్యాన శాఖ అధికారి రాజేష్ తెలిపారు.1. కూరగాయల సాగు చేసే రైతులకు ఎకరానికి కూరగాయల నారు లేదా విత్తనాలకు రూ .9600 రాయితీ ఇవ్వడం జరుగుతుంది 2. మామిడి మరియు అరటి తోటలలో పంట నాణ్యత పెంచడానికి ఫ్రూట్ కవర్స్ లేదా బంచ్ కవర్స్ ఒక్కొక్క రైతుకు ఎకరానికి రాయితీ రూ .10వేల రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతా ఉంది. 3. సేంద్రియ వ్యవసాయం కోసం వర్మీ కంపోస్ట్ తయారీకి ఆయిల్ ఫామ్ మరియు ఇతర ఉద్యాన పంటలు వేసిన రైతులకు వర్మి బెడ్స్ ఒక్కొక్క రైతుకు రెండు చొప్పున అనగా రూ.16 వేల రూపాయలు రాయితీ ఇవ్వడం జరుగుతా ఉంది. 4. ఉద్యాన యంత్రీకరణవార్షిక సంవత్సరం ఉద్యాన పంటలలో ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా బ్రేస్ కట్టర్స్-6పవర్ విడర్ -3 తైవాన్ పంపులు -30 మన డివిజన్ కు కేటాయించడం జరిగింది. దీనికి 50 శాతం రాయితీ ద్వారా ప్రభుత్వం నుండి ఎం ప్యానెల్మెంట్ చేసుకున్న అధికృత డీలర్ నుండి రైతులు కొనుగోలు చేసి సంబంధిత ఉద్యాన అధికారికి బిల్లు మరియు ఇతర ధృవపత్రాలు అందజేయాలి. రాయితీలు పొందుటకు కావలసిన ధ్రువపత్రాలు 1. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ 2. ఆధార్ కార్డ్ 3. బ్యాంక్ అకౌంట్ 4. పాస్పోర్ట్ సైజ్ ఫోటో పాటు అప్లికేషన్ ఫామ్ ను సంబంధిత ఉద్యాన విస్తరణ అధికారి లేదా ఉద్యాన అధికారికి అందజేయాలి. , ఉద్యాన విస్తరణ అధికారి.- 8464096510. ఉద్యాన అధికారి- -8977714059

## నేడు-సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

### చైర్మన్ గుమ్మడి శ్రీదేవి



చిట్యాల, అక్టోబర్ 26 మేజర్ న్యూస్: మండలంలోని ఆంజనేయ ఆగ్రోస్ కాటన్ మిల్లు లో సీసీఐ పత్తి కొనుగోలు ను ప్రారంభించనట్లు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ సోమ వారం కైలాపూర్ శివారులోని ఆంజనేయ ఆగ్రోస్ కాటన్ మిల్లు లో సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతారని ఆమె తెలిపారు. సీసీఐ ద్వారా పత్తి అమ్ముకునే రైతులు 'కపాస్ కిసాన్' యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని రావాలన్నారు. పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 శాతం వరకు ఉండేలా చూసుకోవాలని, సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 లో సంప్రదించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి తెలిపారు.



## అంకుసాపూర్ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

### గ్రామ అధ్యక్షులుగా ఎండి ఖభీర్ ఖాన్

కాటారం, అక్టోబర్ 26, మేజర్ సూర్య న్యూస్:మండలంలో అంకుసాపూర్ గ్రామంలో యువజన కాంగ్రెస్ కమిటీనీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అంకుసాపూర్ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎండి ఖభీర్ ఖాన్,ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణ,ఉపాధ్యక్షులుగా బొల్లి శ్రీనివాస్, దుర్గం సంతోష్,కార్యదర్శిగా ఇనుగాల ప్రశాంత్,కోశాధికారి కంపే దేవేందర్,అధికార ప్రతినిధిగా పక్కాల సురేష్,ప్రచార కమిటీ కన్వీనర్ బొల్లి శశి కుమార్ ని యమిస్తున్నట్టు మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కర్కా ఉమా శంకర్ ,మోత్కు మహేష్,గోగు సమ్మయ్య, దుర్గం చిన్నక్క, బొల్లి భాస్కర్, గట్టు రాజేందర్,ఇమ్రాన్,రంజిత్, రహీం ఖాన్, ఇబ్రహీం ఖాన్, సులేమాన్ బేగ్, ముజాహిద్,జాడి సమ్మయ్య, హైదర్ బేగ్ జబ్బార్, బొల్లి రాజయ్య, లింగయ్య, కోడటి బానయ్య, జాగిరి రాజబాబు, మేడిపేల్లి కిరణ్, సుందిళ్ల ప్రభుదాస్, ఉప్పల తిరుమల్, సంతోషం దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



కాటారం, అక్టోబర్ 26, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని గుండ్రాత్ పల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు ఆత్కూరి లక్ష్మి-దుర్గయ్య కుమారుడు సాయి కుమార్ పూజిత రిసెప్షన్ వేడుకలలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అంకుసాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ ఆయిలి రాజబాపు సుమలత పుత్రిక నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో తిరుపతి, గోనె ముకుంద, జిల్లెల శంకర్, రామ్ శెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కింగ్స్ యూత్



మల్హర్, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వల్లెంకుంట గ్రామంలో ఇటీవల మరణించిన శనిగరం పోచయ్య, శనిగరం బుచ్చయ్య, ఎడ్ల లస్మయ్య మొగిలి ఓదేలు కుటుంబాలను వల్లెంకుంట గ్రామ కింగ్స్ యూత్ సభ్యులు పరమర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు భద్రపు రాకేష్, ఉపాధ్యక్షులు అఢ్డూరి నరేష్, కోశాధికారి యాదండ్ల ప్రశాంత్, మెట్టు నగేష్, సోషల్ మీడియా ఇంచార్జి సుదాటి వెంకి, సభ్యులు నాగరాజు, రణదీర్ విక్రమ్, మాజీ సర్పంచ్ రమేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండల గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీట

**2.70కోట్ల నిధుల మంజూరు చేపించినందుకు**

**మంత్రి సీతక్క ధన్యవాదాలు**

**మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ**

**అధ్యక్షులు ల్యాద శ్యామ్ రావు**



జెడి మల్లంపల్లి, అక్టోబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య): మల్లంపల్లి మండలాల్లో గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఈ దఫా మొత్తం మల్లంపల్లి మండలంలో సుమారు 2.70 కోట్ల నిధులతో కొత్త రహదారుల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. మల్లంపల్లి మండలంలోని గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడికుల అశోక్, ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ చందర్, మండల అభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాంద్ పాషా గారికి, మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరపున మండల పార్టీ అధ్యక్షుడు శ్యామ్ రావు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

### పత్తి రైతుల సంఘం కో కన్వీనర్ గా రజనీకాంత్



చిట్యాల, అక్టోబర్ 26 మేజర్ న్యూస్: తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రజనీ కాంత్ ను నియమించినట్లు రాష్ట్ర సంఘం కన్వీనర్ పుచ్చ కాయల కృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 25న జనగామలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పత్తి రైతులు, ప్రతినిధుల సదస్సు లో సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ తన పైన నమ్మకంతో సంఘంలో రాష్ట్ర స్థాయి పదవిని అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ కన్వీనర్ కు, ప్రతినిధులు మోఢ శోభన్, మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారికి న్యాయం జరిగేంత వరకు కృషి చేస్తానని అన్నారు.

**నగరం లో మంచి నీటి సరఫరా మెరుగుదలకు**

## రూ.554.51 కోట్లు మంజూరు

**చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు**

**నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ టౌన్ ,అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: నగరం లో మంచి నీటి సరఫరా మెరుగుదలకు అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యు ఐ డి ఎఫ్) పథకం క్రింద 551.54 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరంలో నీటి సరఫరా మెరుగుదలకు ఇట్టి నిధులు రావడానికి ప్రత్యేక చొరవ చూపిన జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర దేవాదాయ ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ( సీతక్క) తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు ,రేవూరి ప్రకాష్ రెడ్డి ,కడియం శ్రీహరి ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేయర్ తెలిపారు.

# గీత కార్మికులకిచ్చిన హామీని నిలబెట్టుకోవాలి




**కేజీకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు**

**మేకపోతుల వెంకటరమణగౌడ్**

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 26,మేజర్ న్యూస్(సూర్య):.స్టేషన్ ఘనపూర్ దువిజన్ కేంద్రంలో ఆదివారం కేజీకెఎస్ సంఘం ఆఫీసులో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం మండల గౌరవ అధ్యక్షుడు గట్టు రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకటరమణ గౌడ్ హాజరై మాట్లాడుతూ గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనిఅన్నారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లే ఉందనిఎద్దేవా చేశారు.పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చామని, ఎక్సిగ్రేషియా బాధితులే స్వయంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేశారని అయినా ప్రభుత్వానికి సోయి కూడా లేదని విమర్శించారు.ఇది ఇలాగే కొనసాగితే ఉపేక్షించేదిలేదని మంత్రుల ఇండ్లు ముట్టడించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాడి చెట్లు ఎక్కుతున్నారు. ఇంటికి పెద్దదిక్కు చనిపోతే కుటుంబం ఆగమైపోతుందని పేర్కొన్నారు. ఈ ప్రమాదం వల్ల శాశ్వత వికలాం గులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.వీరికి ఇస్తామన్న ఎక్సిగ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెడుతున్నారని మండిపడ్డారు .ప్ర మాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా ఇరవై వేలు మించలేదని ఈ విధంగా ఇస్తే 10 ఏళ్లు గడిచినా అందరికీ సరిపడా జీవనోపాధి అందవని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి చేసే వారందరికీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్సిగ్రేషియా 10 లక్షలకు, మద్యం షాప్ టెండర్లలో 25 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని అన్నారు. దేశీయ వస్తువులనే వాడండని ప్రధాని మోడీ చెబుతున్నారుని అయినా కూడా పక్కా ఆర్గానిక్, ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని అన్నారు. ఇన్ని ఏండ్ల లో కేంద్ర బిజెపి సర్కార్ ఒక్క పథకమైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. తామే పెంచిన జిఎస్టీ ని తగ్గించి ప్రజలు పండుగ చేసుకోండని అనడం వడ్డురమన్నారు. నిరుపేదలైన వారందరికీ ఇంటికి 20 లక్షలు ఇస్తే అప్పుడు సంబరంగా పండుగ చేసుకుంటామని రమణ అన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులని కోటీశ్వరులను చేస్తామంటున్నారు కల్లుగీతసొసైటీ సభ్యులు స్వయం పోషకంగా జీవిస్తున్నారు కదా వీరి గురించి ఎందుకు ఆలోచించరని వారు ప్రశ్నించారు.వృత్తిని ఆధునికరించి, నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతీ యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని కోరారు.రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి మాట్లాడుతూ చెట్ల పెంపకానికి సొసైటీ కి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇచ్చి హైబ్రిడ్ తాటి ఈత వనాలు పెంచాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని ప్రతి జిల్లాలో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. కేజికె ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదని సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు .కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రమాదానికి గురైన కల్లుగీత కార్మికులకు జనగామ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులను సుమారు 2 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాలో గాయత్రి ఫంక్షన్ హాల్ లో జరిగే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభను గీత కార్మికులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, కమ్మగాని నాగన్న, జిల్లా కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్, మండల అధ్యక్ష కార్యదర్శులు బాల్నే ఉమాపతి, తాళ్ల పెల్లి అశోక్ ,బైరగొని బలరాములు, మండల నాయకులు పులి శ్రీనివాస్, టి సి ఎస్ అధ్యక్షులు గట్టు ఉప్పలయ్య, ఇల్లందుల రాజు గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా**

**అధ్యక్షులు బొచ్చు చందర్**

హనుమకొండ, అక్టోబర్ 26 , మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ పిలుపునిచ్చారు. ప్రతినెలా చివరి ఆదివారం రోజున ఆవిష్కరించే కాంగ్రెస్ సేవాదళ్ జెండా పండుగను హనుమకొండ లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర సేవాదళ్ ఇన్స్పెక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు మహానామ, జిల్లెల్ల కృష్ణమూర్తి, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, మేకల భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 3న చలో ఏటూర్ నాగారం ఐ టీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ



తాడ్వాయి అక్టోబర్ 26మేజర్ న్యూస్ సూర్య : నవంబర్ 3న చలో ఏటూరు నాగారం ఐటిడిఎ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు.ఆదివారం ఈ మేరకు ఒడ్డుగూడెం ,కోడిశాల, లింగాల,బొల్లేపల్లి,బంధాల,బోటి లింగాల తదితర గ్రామాలలో కరపత్రాలు ఆవిష్కరించారు. సందర్భంగా పలువురు నేతలు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వా అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఆదివాసీలు వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఉద్యమం మరో కొమరం భీమ్ ఉద్యమం లాగా ముందుకు సాగుదాం ,మన హక్కులను సాధించుకుందాం.ఇది నాకు అవసరం లేదులే అని అనుకుంటే మీ పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని వివరించారు.నిరుద్యోగ యువత భవిష్యత్తు తో చెలగాట మాడుతున్న ప్రభుత్వ ధోరణి నుండి విముక్తి కోసం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనది ఉద్యమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకా శ్రావణ్,ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను,మాజీ సర్పంచ్ ఆగబోయిన రామయ్య, పూనెం భాస్కర్ ,పెండకట్ల సాగర్, ఊకె జగ్గారావు ,చేల శంకర్, సారయ్య ,ఊకె రవి ,సుధాకర్, పూనెం నగేష్ ,దనసరి పుల్లయ్య, ఊకె మోహన్ రావు ,కొమరం చంద్రయ్య, నాలి సారయ్య, అగబోయిన కిరణ్ ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 30న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బందు

### పేద విద్యార్థుల జీవితాలతో చేలగటమాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు

ములుగు క్రైమ్,అక్టోబర్ 26 : (మేజర్ న్యూస్ సూర్య): ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కేంద్రం ఎస్ఎఫ్ఐ కార్యాలయం లో టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సాయి చరణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు హాజరై ...మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు.గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్




ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రణధీర్,సాయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజల కలకలం

వర్ధన్నపేట అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: :ఆధునిక యుగంలో క్షుద్ర పూజలు ప్రజలను ఇప్పటికీ వణికిస్తూనే ఉన్నాయి. క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు వర్ధన్నపేట పట్టణ శివారు ఎస్సారెస్పీ కెనాల్ కాలువ పై ఆదివారం కలకలం రేపి పట్టణ ప్రజలను ఉలిక్కిపడేలా చేశాయి. ఎస్సారెస్పీ కెనాల్ పై ఓ గొర్రెపోతును బలిచ్చి, మద్యం, పసుపు కుంకుమ గుడ్లు పెట్టి పూజలు చేసినట్లు కనిపించాయి. దీంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. క్షుద్ర పూజలు అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలను చైతన్య పరచాలని కోరుతున్నారు.



# సీనియర్ ఉపాధ్యాయులకి (టెట్) మినహాయింపు ఇవ్వాలి

### పీఆర్సీని 2023 జులై నుండి అమలు చేయాలి

### ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ - అలుగు బెల్లి నర్సిరెడ్డి

హన్మకొండ అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం ఆయన ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైనారు. అనంతరం టీఎస్ యూటిఎఫ్ ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఉపాధ్యాయులందరూ పోరాటానికి సిద్ధం కావాలని ,మీరు తీసుకునే కార్యక్రమాలకు తాను అండగా ఉండి పోరాడుతా నని అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు టెట్ గురించి ఆందోళన చెందుతున్నారని, విద్యాహక్కు చట్టం అమలకు ముందు మరియు ఎన్సిటిఈ నిబంధనలు 23.08.2010 కంటే ముందే నియామకమైన సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినాహయింపు ఇవ్వాలని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏ లను వెంటనే క్లియర్ చేయాలని, 2023 జూలై నుండి పీఆర్సి అమలు చేయాలని, సీపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటిని క్లియర్ చేయాలని,రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులన్నింటిని తక్షణమే విడుదల చేయాలని, మోడల్ స్కూల్, గురుకులాలు,కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె జంగయ్య, రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ డి కిరణ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బి వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి,



హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి కుమార్,సి సుజన్ ప్రసాద రావు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కె యాకూబ్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవ రెడ్డి, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అన్నాదేవి, వరంగల్ జిల్లా కోశాధికారి రావూఫ్, జిల్లా కార్యదర్శులు చుంచుకాల లింగారావు, కర్ణాకర్ చంద్రయ్య, రమేష్, లింగమూర్తి, కుమారస్వామి ,రమాదేవి, నిర్మల, లీలావతి, రాజేంద్రప్రసాద్, రఘుచందర్, సత్యనారాయణ,రవీందర్, చారి,అమ్జత్ అలీ, బిక్షపతి,సమ్మయ్య పాల్గొన్నారు.

# గ్రూప్స్ సాధించడం ఒక కల

## మాజీ ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారధి

హనుమకొండ,అక్టోబర్ 26, మేజర్ న్యూస్ గ్రూప్స్ సాధించడం ఒక కలని మాజీ ఎన్నికల కమిషనర్ చిట్ట పార్థసారధి అన్నారు. అదివారం తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం , తెలంగాణ జర్నలిస్టుల సంఘం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ లో ఇటీవల వెలువడిన తెలంగాణ గ్రూప్ 1, 2 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన పద్మశాలి యువతి యువకులకు ఆత్మీయ అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవి ప్రకాశ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారధి హాజరైనారు. గ్రూప్ 1, గ్రూప్ 2 లో సుమారు 20 మంది పద్మ శాలి కులబాంధవ విజేతలు హాజరైన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిట్ల పార్థసారధి మాట్లాడుతూ లక్షలాదిమంది కలలను తీవ్రమైన పోటిలో ఒత్తిడిని ఎదుర్కొని విజయం సాధించినందుకు గ్రూప్ 1, 2 విజేతలను అభినందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రూప్ 1, 2 ద్వారా ఉద్యోగాలు సాధించిన పద్మశాలి యువతి యువకులు ఎలాంటి అవకతవకలకు , అక్రమాలకు పాల్పడకుండా సేవా భావంతో తమ యొక్క విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలస సుధీర్, పద్మశాలి జర్నలిస్టు సంఘం కార్యదర్శి వల్లాల వెంకట




రమణ, కోశాధికారి వేముల సదానందం, ఉపాధ్యక్షులు గద్దం కేశవమూర్తి తదితరులు పాల్గొన్నారు.






## ఓరుగల్లు ఘన కళా వైభవం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన 'ఓరుగల్లు ఘన కళా వైభవం' కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దాదాపు 100కు పైగా పాటలు, ఐదు గంటల పాటు సాగిన గానమృత యజ్ఞంలో కళాకారులు సమాజ హితాన్ని కోరుతూ స్ఫూర్తిదాయకంగా ప్రదర్శనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో పాట ఉద్యమానికి ఊపునిచ్చిన ఘనత పాటకే చెందిందని పేర్కొన్నారు. కవులు, కళాకారులు సమాజంలో మార్పు తేవగల శక్తి కలవారని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వత తక్కువ కాలంలోనే కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించి కవులకు, కళాకారులకు అంకితం చేశామని తెలిపారు.అదేవిధంగా, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.

అవగాహన కార్యక్రమాన్ని కళాకారులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, కళాకారులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## టీవి ఏఈ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 26,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ స్టేడియం లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీవి ఏఈ జేఏసీ ) ని ఎన్నుకున్నట్లు టీజీ ఎన్ పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్, కంపెనీ జాయింట్ సెక్రటరీ కళ్లెం పాపి రెడ్డిలు తెలిపారు. ఆర్టిజన్స్ యొక్క హక్కుల ఏపిఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ సాధనకై జిల్లా టీవిఏఈ జేఏసీ జిల్లా చైర్మన్ గా జిల్లోజు అశోక్,జిల్లా కన్వీనర్ గా పెద్ది భాస్కర్,కో చైర్మెన్ మచ్చ సతీష్,కో కన్వీనర్ మహంకాళి మహేష్, కోశాధికారి చిర్ర సతీష్, వైస్ చైర్మన్ లు దయాకర్ సోమాని ప్రశాంత్, వెంకటేశ్వర్లు వెంకటనారాయణ ఉపేందర్ శ్రీకాంత్,మహబూబాబాద్ డివిజన్ చైర్మన్ గా ఎండి మసూద్ పాషా, కన్వీనర్ గా నిరుడు వెంకటేశ్వర్లు ఎన్నుకున్నట్లు తెలిపారు. మిగిలిపోయిన 6500 మంది స్పాట్ బిల్లర్స్, ఆన్ మ్యాన్డ్ వర్కర్స్, పీసు రేటు కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

- కల్లుగీత కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- అధ్యక్ష,కార్యదర్శులు కారుపోతుల అనిల్ గౌడ్, యాకన్న గౌడ్





దంతాలపల్లి,అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో ఆదివారం మండల కల్లుగీత కార్మికులు,నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ ఆధ్వర్యంలో మండల కల్లుగీత కార్మిక సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా కారుపోతుల అనిల్ గౌడ్,ఉపాధ్యక్షులు సంపెట రమేష్ గౌడ్,కార్యదర్శి గుండ్ల యాకన్నగౌడ్,గౌరవ అధ్యక్షులు బుర్ర ముత్తుగౌడ్,సహాయ కార్యదర్శి గుర్రం యాకన్నగౌడ్, కోశాధికారిగా కారుపోతుల ఉప్పలయ్య గౌడ్ లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కారుపోతుల అనిల్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పాటుపడతానని, సంఘం సభ్యులు అందరూ ఐకమత్యంతో ఉండాలని,ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలలో ప్రతి గౌడ బిడ్డకు స్థానం కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు.యమగాని వెంకన్న,గునిగంటి మోహన్ లు మాట్లాడుతూ నవంబర్ 27, 28న సూర్యాపేటలో జరిగే కల్లుగీత కార్మిక సంఘం బహిరంగ సభకు జిల్లా నుండి కల్లుగీత కార్మికులు బారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలోసలహాదారులు గుండగాని లింగయ్య గౌడ్,కొత్త అంతయ్య గౌడ్,గండి వెంకటనారాయణ గౌడ్,పోడిశెట్టి భాస్కర్ గౌడ్,కొత్త కొమురెల్లి గౌడ్ మండల సభ్యులు కారుపోతుల జంపన్న గౌడ్,గంధసిరి లక్ష్మణ్ గౌడ్,గంధసిరి వెంకన్న గౌడ్,పూజారి జనార్ధన్ గౌడ్,బుర్ర వెంకన్న గౌడ్,చీకటి ఉప్పలయ్య గౌడ్,చెవగాని వీరయ్య గౌడ్,మల్లం బిక్షం గౌడ్,సోషల్ మీడియా అధ్యక్షుడు దేశగాని అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్



దంతాలపల్లి, అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు తాము పండించిన పత్తి పంటలను దళారుల చేతిలో అమ్ముకొని మోసపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని గిట్టుబాటు ధరను పొందాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం దంతాలపల్లి మండలకేంద్ర శివారు పడమటి గూడెం స్టేజి వద్ద శ్రీ బాలాజీ కాటన్ మిల్లులో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి మిల్లులో నిబంధనలకు లోబడి పత్తిని అమ్ముకొని క్వింటాకు రు.8110 గిట్టుబాటు ధరను పొందాలన్నారు. సీసీఐ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్,పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము,నాయకులు గురుపాల్ రెడ్డి,కొమ్మినేని సతీష్,నెమ్మది యాకయ్య,మిల్లు నిర్వాహకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.







## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ఆత్మకూరు అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామంలో కన్నబోయిన ఐలయ్య కూతురు వివాహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, మాజీ జెడ్పిటిసి అంబటి రాజస్వామి ,మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్, పిఏసిఎస్ డైరెక్టర్ బూరా రాజేందర్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి, రాయ బోయిన రవి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



లింగాలఘణపురం అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : లింగాల ఘనపూర్ మండలం వడ్డీచర్ల గ్రామంలో నక్షత్ర గార్డెన్ నందు గ్రామ వాస్తవ్యులు అన్నపురం అంజయ్య కూతురు వివాహం కు హాజరైన స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి వారితో పాటుగా లింగాలఘణపూర్ మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు.వారితో పాటు మండలానికి సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివ కుమార్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## పెద్దవంగర ఎస్ఐగా ప్రమోద్ కుమార్




పెద్దవంగర, అక్టోబర్ 26, (సూర్య న్యూస్): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల నూతన ఎస్సైగా ప్రమోద్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని అన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



పెద్దవంగర అక్టోబర్ 26: (సూర్య న్యూస్): పెద్దవంగర మండలంలోని బీసీ తండా మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధరావత్ బాలు తల్లి రుక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె పార్థివదేహానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటుందని అధ్యక్షుడు తెలిపారు. పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ నాయకులు కొండపల్లి విజయ్ పాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి అశోక్, ఆంగోత్ పద్మా దేవేందర్, ధరావత్ వెల్మ, ధరావత్ నవీన్, శ్రీను, నరేష్ తదితరులు ఉన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

**- రేవా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్‌కు వినతిపత్రం అందజేత**




కేసముద్రం, అక్టోబర్ 26: రిటైర్డ్ ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రేవా) జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, గుగులోత్ కిషన్ నాయక్, సోమ గోవర్ధన్ అన్నారు. ఆదివారం రేవా ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్రు నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంకా బద్రి నారాయణ, గుగులోత్ కిషన్ నాయక్, సోమ గోవర్ధన్ మాట్లాడుతూ..గత 18 నెలలుగా రిటైర్ అయిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన రిటైర్మెంట్ బకాయిలు ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కు రిటైర్మెంట్ బకాయిలు రాక కుటుంబ అవసరాలు తీరక, ఆర్థికపరమైన ఒత్తిడితో ఇప్పటివరకు 27 మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నా రని,మాకు రావలసిన మేము దాచుకున్న టిఎస్జిఎల్ఐ, జడ్పి జిపిఎఫ్, సరెండర్ లీవ్, లీవ్ ఎన్ క్యాష్మెంట్, పెన్షన్ కమిటేషన్, ఇవన్నీ కూడా ఉద్యోగి తన జీతం నుండి దాచుకున్న డబ్బులనీ, మేము దాచుకున్న డబ్బులు ఇవ్వటానికి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ తమను మానసికమైన ఒత్తిడిలకు గురి చేస్తున్నదని, ప్రభుత్వం నెలకు ఒక్కంటికి 15 వేల కోట్ల నుండి 20 వేల కోట్ల వరకు అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి పేరుతో ఖర్చు చేస్తున్నదని,ఉద్యోగులు 35, 40 సంవత్సరాల వరకు ప్రభుత్వానికి సేవ చేస్తే మాకు ఇచ్చే బహుమతి ఆత్మ హత్యలేనా అన్నారు. ఏ ప్రభుత్వమైనా ఉద్యోగుల క్షేమాన్ని మర్చిపోతే ప్రభుత్వానికి భవిష్యత్తులో ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ..విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తమకు హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా రిటైర్ అయిన ఉద్యోగుల కు రావలసిన బకాయిలను సత్వరమే చెల్లించకుంటే పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అదేవిధంగా దశలవారీగా ఉద్యమాన్ని తీసుకెళ్తామని వారు ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గుదే చంద్ర మౌళి, టి.మురళీధర స్వామి, యోగేశ్వరరావు , సుంకరి వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, పద్మావతి, ఉమాదేవి, యేసు రత్నం ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసిని పరామర్శించిన ఎమ్మెల్యే



ఆత్మకూరు అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో మాజీ ఎంపీటీసీ అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీని వారి స్వగృహములో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు యాక్సిడెంట్ లో గాయపడిన అర్షం వరుణ్ గాంధీని ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్, కాంగ్రెస్ నాయకులు ఉడుత మహేందర్, అర్షం అశోక్, ఎన్నపు నాగరాజు, తదితరులు కాంగ్రెస్ నాయకులు హాజరైనారు.

## హమాలీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



దేవరుప్పుల అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామ ఏఐటీయూసీ అనుబంధ హమాలీ కార్మిక సంఘం నూతన కమిటీని ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ జీడి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోగా, ఈ సమావేశానికి భాషిపాక పరశురాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కడవెండి గ్రామ హమాలీ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా మైనాల అశోక్ ఉపాధ్యక్షులు చింత మహేష్ ప్రధాన కార్యదర్శి భాషిపాక నవీన్ సహాయ కార్యదర్శిగా ఎలుకపెల్లి ఐలయ్య కోశాధికారిగా మైనాల సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య మాట్లాడుతూ అసంఘటిత కార్మిక రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి రూ.5 వేలు పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో లేబర్ కార్డుల వేలిముద్ర పద్ధతిని తొలగించి కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాషిపాక ఉప్పలయ్య మాసంపెల్లి వాన కొండయ్య ఫైండ్ల సుధాకర్ జీడి నరసింహ మేడమైన బిక్షపతి మహేష్ కుమార్ కార్మికులు పాల్గొన్నారు.

## భూమి సాగులో ఉండి పట్టాలు లేని రైతులకు వెంటనే పట్టాలివ్వాలి

**- ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**



కేసముద్రం,అక్టోబర్ 26: భూమి సాగులో ఉండి పట్టాలు లేని రైతులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో భూమి సాగులో ఉన్న పట్టాలు లేని రైతుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. రైతులు సంవత్సరాల తరబడి లావని పట్టా, నవాబ్ జంగ్ పేర్లతో భూములు ఉండడం మూలంగా వీరికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము పట్టాలు చేయకుండా ఉండడం మూలంగా ప్రభుత్వ పథకాలు రావడంలేదని, అదేవిధంగా రైతు భరోసా తదితర ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటివి వర్తించడం లేదని ,పట్టా ఉంటేనే రైతు కుటుంబాలకు రక్షణ ఉంటుందని,సాగు భూములకు పట్టాలు రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చేంత వరకు ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ పోరాటానికి గ్రామ రైతుల కమిటీ కన్వీనర్ గా ఎండి షబ్బీర్ ను ఎన్నుకున్నట్లు కంచ వెంకన్న తెలిపారు.ఈ సమావేశంలో గుండా దుర్గేష్, అంకిరెడ్డి వీరన్న, కాకి సంతోష్, అంకిరెడ్డి రాంబాబు, నూకల వినోద, అంకిరెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చెయాలి

**- మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్**



కొడకండ్ల,అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడునూతల గ్రామ ముఖ్య నాయకుల, సమావేశంలో మాట్లాడుతున్న కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ రేపు జరగబోయే స్థానిక ఎలక్షన్లో గెలుపు లక్ష్యంగా పెట్టుకొని, అందరూ సమిష్టిగా కలసి మెలసి, సమన్వయ పరుస్తూ ,పార్టీ కోసం పని చేయాలని అధిష్టానం చూపించినవారినీ గెలిపించి ఎమ్మెల్యేకి కానుకగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ ఈ రెంటి సాయి కృష్ణ కీసర సునీల్ రెడ్డి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మూరరిశెట్టి అంజయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖలీమ్, దూది మేట్ల యాకేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు,వెలికట్టె వెంకన్న, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్,కోట వెంకన్న, నర్సింగరావు, బేతుజ్ వెంకన్న ,శ్రీకాంత్. వెంకన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



పెద్దవంగర: అక్టోబర్ 26: (సూర్య న్యూస్): బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పరామర్శించారు. పెద్దవంగర మండలంలోని బంగారు చెలిమి తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ నిమ్మా నాయక్ మాతృమూర్తి రుక్కమ్మ మృతి చెందగా ఆమె పార్థివదేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పూలమాలవేసి నివాళు లర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు సంకేపల్లి రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి
- రేషన్ కార్డు పై 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొడిశాల వెంకన్న



కేసముద్రం,అక్టోబర్ 26: కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఓ సారి పెరిగిన ధరలు సామాజిక ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనీస వేతనాల చట్టాన్ని సవరించి వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొడిశాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో వ్యవసాయ కూలీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గొడిశాల వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. నిరుపేదలైన భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రతి ఏటా రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిందని, ఇప్పుడు ఉపాధి పనులు 20 రోజులు చేసిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని చెప్పడం విడ్డూరంగం ఉందన్నారు. రేషన్ కార్డులపై 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని,జాబ్ కార్డు ఉన్న వాళ్ళందరికీ పని కావాలని కోరిన వెంటనే ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని, 57 సంవత్సరాల నిండిన ప్రతి కార్మికునికి నెలకు రూ.5 వేల పెన్షన్, వికలాంగుల, వృద్ధాప్య ,వితంతు ,ఒంటరి మహిళల,గీతా,నేత వృత్తిదారులకు పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేశారు.ఈనెల 28 నుంచి నవంబర్ 10 వరకు సంఘం గ్రామసభలు నిర్వహిస్తామని కార్మికులంతా సభలో పాల్గొని విజయవంతం చేయాలని వెంకన్న కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికుల సంఘం నాయకులు నారెడ్డి నారాయణ , సమ్మిటి సక్కులు, మంచు విజయ ,పద్మ ,ఉప్పలమ్మ, రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో చల్లా జ్యోతి



ఆత్మకూరు అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూరు మండలంలోని గ్రామంలో మాదాసి రవి అనితల కూతురు చిన్నారి ప్రియమణి నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి హాజరై చిన్నారి ప్రియమణి కి నూతన వస్త్రములు బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బారాస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మండల సమన్వయ కమిటీ సభ్యులు బొల్లె బోయిన రవి యాదవ్ ,సావురే రాజేశ్వరరావు మాదాసి స్వామి ,నేరెళ్ల బస్వా రెడ్డి ,బారాస గ్రామ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషన్ యూనియన్ మండల అధ్యక్షుడిగా కుందూరు కరుణాకర్ రెడ్డి



గూడూరు అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో ఆదివారం రోజున మండల ఎలక్ట్రీషన్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల ఎలక్ట్రీషన్ యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఎలక్ట్రీషన్ యూనియన్ మండల అధ్యక్షుడుగా కుందూరు కరుణాకర్ రెడ్డి ఉప అధ్యక్షులు గంధపురెడ్డి సుదర్శన్ రెడ్డి,కార్యదర్శి పబో బజు, యాక చారి, కోశాధికారి బోల్లి కొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి నల్ల మాస శ్రీనివాస్, కమిటీ సభ్యులు గడిల యాదగిరి,దాసరి లింగమూర్తి, మేడి సమ్మయ్య, దిడ్డి అశోక్,నూన వత్ వెంక్న, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన అన్నారు . ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గూడూరు మండలంలో ఎలక్ట్రీషన్ యూనియన్ పరపతి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి ఎలక్ట్రీషన్ సభ్యునికి ఇన్సూరెన్స్ మెంబర్షిప్ కార్డు ఇప్పించడం జరిగిందని వారికి ఇన్సూరెన్స్ అన్ని విధాల ముందుండే సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

# కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- అసంఘటిత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి
- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న

బచ్చన్నపేట అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు.. సంఘటిత, అసంఘటిత కార్మికులకు గొడ్డలి పెట్టు అని సీఐటీయూ రాష్ట్ర యాటల సోమన్న అన్నారు. మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో ఎర్ర మమత, ఎర్ర కనకయ్య ల అధ్యక్షతన సీఐటీయూ 7వ మహాసభలు ఆదివారం జరిగాయి,ఈ మహాసభకు సోమన్న ముఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలుచేస్తూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే కార్మికుల పని గంటలను పెంచారని తెలిపారు. మోడీ ప్రభుత్వానికి కులం, మతంపై రాజకీయాలు తప్ప.. కార్మికుల సంక్షేమం ఏ మాత్రం పట్టదని విమర్శించారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి రానున్న రోజుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని పునరుద్ఘాటించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రూ.26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రానున్న పోరాటాల్లో అన్ని రంగాల కార్మికులందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో లో రైతు సంఘం కార్యదర్శి బెల్లకొండ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర ఆనందం లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గా అన్నబోయిన రాజు, కమిటీ సభ్యులుగా ఎర్ర కనుకయ్య, నిలిగొండ కొమురయ్య, మానేపల్లి భిక్షపతి, బుర్రి సుధాకర్, ఎర్ర మమత, కొలుగూరి రాజమణి, గంధమల్ల స్వామి, లక్ష్మణ్, బవండ్లపల్లి పెంటయ్య, గంధమల్ల క్రిష్టయ్య, బైరగొని అంజుం లను నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# తాళ్లపూసపల్లిలో చోరీ

- 6 తులాల బంగారు ఆభరణాలు
- 17 తులాల వెండి పట్టీలు అపహరణ



కేసముద్రం,అక్టోబర్ 26: కేసముద్రం మండలం, తాళ్లపూస పల్లి గ్రామంలో పాతూరి అనసూర్య అనే మహిళ ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. అనసూర్య కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. తన ఇంట్లో ఎవరు లేకపోవడం తో అనసూర్య తన పక్క ఇంటిలో నిద్రించగా, ఇంట్లో ఆమె లేనిది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంటిలోకి ప్రవేశించి 6 తులాల బంగారు ఆభరణాలు, 17 తులాల వెండి పట్టీలు దొంగిలించినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. బాధితురాలు అనసూర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

# కందగిరి జాతర ఏర్పాట్లపై సమీక్ష

## - భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి
## - డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్



కురవి అక్టోబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): కందగిరి మహా జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ కందికొండ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రామచంద్ర నాయక్ మాట్లాడుతూ జాతరలో భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. తాగునీరు, విద్యుత్, పారిశుధ్య, వైద్యసేవలు, రవాణా, పార్కింగ్ తదితర మౌలిక సదుపాయాల కల్పన లో అధికారులు ముందుచూపుతో వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జాతర ప్రాంతంలో రహదారి మరమ్మతులు, లైటింగ్, డ్రైనేజ్, నీటి సదుపాయాలు, తాత్కాలిక షెడ్లు వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఫోన్ లో ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గార్లపాటి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం సీనియర్ నాయకులు బండి వెంకట్ రెడ్డి, బండి శ్రీనివాస్, ఎంపిడిఓ వీరబాబు, సీరోల్ మండల ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు, కురవి మండల యూత్ నాయకుల కొర్ని అనిల్, దయ్యాల శ్రీధర్, ఉన్నతాధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాయితీపై వ్యవసాయ పనిముట్లు
### - మండల వ్యవసాయ అధికారి కే.రాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 26 : రాయితీపై వ్యవసాయ పనిముట్లు ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పొందేందుకు ఈ నెల 29 లోపు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఇందులో చేతి పంపులు 144,పవర్ స్పెయర్స్ 26,రోటవెటర్స్ 10,సీడ్ కామ్ ఫర్టిలైజర్ 2,ట్రాక్టర్ పనిముట్లు 13,బండ్ ఫార్మర్ 1,పవర్ వెడర్ 1,బ్రెష్ కాట్టర్ 2,పవర్ టిల్లర్ 2,స్ట్రా బెలర్ 2 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ రైతులు,అందరు మహిళ రైతులకు 50 శాతం,మిగతా రైతులకు 40 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. ఆసక్తి గల రైతులు అవసరమైన పత్రాలను తీసుకొని మీ పరిధిలో గల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి



మరిపెడ,అక్టోబర్ 26,మేజర్ న్యూస్(సూర్య): గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని జాతీయ రహదారి 365 ఆదివారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మున్సిపాలిటీకి చెందిన దేవరశెట్టి కౌసల్య (80) వృద్ధురాలిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా కొంతకాలంగా వృద్ధురాలికి మతిస్థిమితం సరిగా లేనట్లు స్థానికులు తెలిపారు.

## మహిమాన్వితం కార్తీక మాసం
### - వైభవోపేతంగా అభిషేకం ఒడిబియ్యం కుంకుమ పూజ వేడుకలు







దేవరుప్పుల అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): పరమశివుడికి ప్రీతికరమైన కార్తీక మాస పర్వదిన వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ పవిత్ర మాసం సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (ఉప్పల మల్లన్న) దేవాలయంలో ఆదివారం కార్తీక మాసం వేడుకలను పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబిక అమ్మవారికి మండల కేంద్రానికి చెందిన భక్తులు అభిషేకం ఒడిబియ్యం కుంకుమ పూజ కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ పురాణాల ప్రకారం పరమశివుడికి కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైనదని కార్తీక మాసంలో నోములు, వ్రతాలు, దీపారాధనలు, అభిషేకాలు, ఒడిబియ్యం, కుంకుమ పూజ చేయడం శుభప్రదమని, లక్షపత్రి పూజలు, బిల్వార్చనలు పాప విమోచనానికి దోహదం చేస్తాయని, కార్తీక మాసం మహిమాన్వితమని భక్తులకు తెలిపి ఆశీర్వాదాలు అందజేశారు.

## బానోత్ కోటి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సింగిల్ విండో చైర్మన్
### -కోటి అంత్యక్రియలలో పాల్గొని పాడే మోసిన సింగిల్ విండో చైర్మన్





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 26 : బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోత్ కోటి హైదరాబాద్ ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రామచంద్రపురం గ్రామానికి చేరుకొని బానోత్ కోటి పార్థివదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కోటి అంతక్రియలలో పాల్గొని పాడే మోసిన సింగిల్ విండో చైర్మన్ మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా గ్రామ మండల స్థాయి రాజకీయాలలో తనదైన ముద్ర వేశారని,బానోత్ కోటి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, తొట్టి కృష్ణ, లింగ తదితరులు పాల్గొన్నారు.

## బానోత్ కోటి పార్థివదేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 26 : బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోత్ కోటి అనారోగ్య సమస్యతో హాస్పిటల్లో చేరగా శనివారం చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ రామచంద్రపురం గ్రామానికి చేరుకొని బానోత్ కోటి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మురళి కృష్ణస్థానిక మాజీ సర్పంచ్ మాధవి,స్థానిక నాయకులు హరీష్,బాలయ్య,రవి,కృష్ణ, బాల కృష్ణ,సంపత్, తారసింగ్,విజయ్, విజేందర్,సాయి బాబు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

## – డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



దంతాలపల్లి,అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన సిరిశాల నాగలక్ష్మి – సారయ్యల వివాహం మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరుగగా ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి గురుపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాట్ల మాజీ ఎంపిటిసి కొమ్మినేని సతీష్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, దాట్ల గ్రామ యూత్ అధ్యక్షుడు చిట్యాల యాకాం బరం, మండల యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీను, రాములు, విశ్వనాథ్, తిరుపతి, సురేష్, సైదులు,మహేష్ అజయ్ సాయి వెంకన్న, పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం







తరిగొప్పుల అక్టోబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఇల్లు దగ్ధమైన సంఘటన తరిగొప్పుల మండలంలోని సోలిపురం గ్రామంలో శనివారం రోజు రాత్రి చోటు చేసుకుంది బాధితురాలు నారోజు సత్తెమ్మ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపిస్తుండడంతో వెంటనే ఇంటి నుంచి బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పిందని లేదంటే అదే ఇంటిలో నేనుంటే అగ్నికి ఆహుతి అయ్యేదాని బాధితురాలు తెలిపింది వంట సామాగ్రి నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోయాయని ప్రభుత్వం స్పందించి తనను ఆదుకొని ఆర్థిక సహాయం సహాయాన్ని అందించాలని బాధితురాలు సత్తెమ్మ తెలిపారు .

# ప్రజా నాయకుడు జక్కుల రవీందర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



కాజీపేట అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు కాజీపేటలో ఘనంగా జరిగాయి. మైనారిటీ వైస్ చైర్మన్ ఎంఏ షబ్బీర్ (టబ్బు), మైనారిటీ నాయకులు ఎండి షాకీర్, ఎండి ఇబ్రహీం, షేక్ ఇంచార్జ్, ఎండి సల్మాన్, రవీందర్ యాదవ్ ని శాలువాతో సన్మానించి భారీ కేకును కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనారిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ జక్కుల రవీందర్ యాదవ్ అన్న ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారు, ఆయన శ్రమ, కట్టుబాటు, వినయం, ప్రజల్లో ఆదరణను, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే ప్రజా నాయకుడిగా పేరు సంపాదించుకున్న మంచి నాయకుడు అని అన్నారు. అనంతరం 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ అందరి ప్రేమ అభిమానాలు మరింత బాధ్యతను నాకు గుర్తు చేస్తున్నాయి. నా ప్రాధాన్యం ప్రజల అభివృద్ధి, వారి అవసరాలు తీర్చడమే, ప్రజలకు నా మీద నమ్మకం నేను ఎప్పుడు అందుబాటులో అని అన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



కాజీపేట అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన సన్నిహితుడు వీర అభిమాని అయిన బొడ్డు రామకృష్ణ కాజీపేట చౌరస్తాలో జిహెచ్ఎంసి కార్మికుల సమక్షంలో గజమాలను వేసి, పట్టు శాలువాతో సన్మానించి భారీ కేకును కట్ చేయించి బాణసంచా పేల్చి జక్కుల రవీందర్ యాదవ్కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మంత్రి బుంద్యాలు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇప్ప శ్రీకాంత్, కాజీపేట హ్యాట్రిక్ మాజీ కార్పొరేటర్ రాంబాబు, మాజీ అధ్యక్షుల దొంగల కుమార్ యాదవ్, బర్ల రాజ్ కుమార్, బుషపాక శ్రీనివాస్, పోగుల శ్రీనివాస్, మాతంగి స్వామి, ఇమ్మడి రవి, సిలువేరి మల్లికార్జున్, శ్రీపాక కుమార్, కాలేశ్వరం రేణుక, ఎలగందుల మాలతి, దార్ల రాజ్ కుమార్, సయ్యద్ అలీమ్, అనిల్, రాము, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ గేలక్సీ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న తాడూరు సంతోష్ రాజ్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 26 మేజర్ న్యూస్ ) : వాసవి క్లబ్ గేలక్సీ సేవలకు గుర్తింపు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గాదెవారి సౌమ్య రాజేశ్వరం రికన్ 2025 హైదరాబాదులో జరిగిన ప్రోగ్రాంలో బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న జనగామ వాసవి క్లబ్ గేలక్సీ అధ్యక్షులు తాడూరు సంతోష్ రాజు తదనంతరం సంతోష్ రాజ్ మాట్లడుతూ నా సేవలు గుర్తించి నాకు ఇంత గౌరవం దక్కడం నా అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రీజనింగ్ చైర్మన్ గాదే రాజేష్, జోన్ చైర్మన్ బూసా సిద్దేశ్వర్,రిజినల్ చైర్మెన్ గంధ వేణు,సెక్రెటరీ రామిని ఈశ్వర్,ట్రెజరర్ ఉప్పుగళ్ల సోమేష్, పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంటలో పుస్తకాల పంపిణీ





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి అక్టోబర్ 26 మేజర్ న్యూస్) : జనగామ లో మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట పార్కులో పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కవులు, రచయితలు, పుస్తక ప్రేమికులు మాట్లాడుతూ "పుస్తకానికి మించిన స్నేహితుడు ఈ ప్రపంచంలో ఎవరూ ఉండరు" అని అన్నారు. జ్ఞాన సంపదకు పుట్టినిల్లుగా భాసిల్లుతున్న ఈ పుస్తకం ఎందుకో మనకు దూరం అవుతుందని అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే పుస్తకాలను పట్టుకున్న మన చేతుల్లోకి ఫోన్ వచ్చి చొరబడిందో... అప్పటినుండి మనలో చదివే అలవాటు క్రమంగా దూరమవుతూ వస్తుందని,చూసే అలవాటు వచ్చి చేరిందన్నారు.మళ్ళీ మనకు పుస్తకాలను చదివే అలవాటు చేయడానికి మరో గ్రంథాలయ ఉద్యమం పేరిట ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయ కర్త మీసాల సుధాకర్,కవులు,రచయితలు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్,పానుగంటి రామమూర్తి, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,మారెపల్లి నరేంద్ర చారి,కూటి వంటి శ్రీనివాస్, రంగరాజు ప్రసాద్, శోభారాణి, ఇనుముల నర్సయ్య,కృష్ణమాచార్యులు, ఆర్.శ్రీనివాస్, వి.రామకృష్ణ,శేషుకుమార్,కె.సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# మాగంటి సునీత విజయం ఖాయం

## – మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట అక్టోబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య): జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తో కలిసి ప్రచారంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి సునీత విజయం పడికే ఖాయం అయిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేది మాగంటి సున్నితేనని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.